**ఆకాశవాణి : : హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ: 02.06.2024** **సమయం: 1310 గంటలు**

**ముఖ్యాంశాలు**

**1.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. రాష్ట్రాన్ని ప్రపంచంలోనే నంబర్ వన్ గా మార్చాలన్న తన లక్ష్యానికి నాలుగు కోట్ల ప్రజల ఆశీర్వాదాలు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.**

**2. రాష్ట్రంలో బీఆర్ ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని అందులో ఎటువంటి అనుమానంలేదని ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్ర శేఖర రావు ధీమావ్యక్తంచేశారు.**

**3. భారత అభివృద్ధి పయనంలో తెలంగాణ మరింత కీలక భూమిక పోషించాలని, అబివృద్ధిలో రాష్ట్రం మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చెప్పారు.**

**4.మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కోటా ఉప ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి ఎం. నవీన్ రెడ్డి విజయం సాధించారు.**

FORMATION DAY LEAD CM

-తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలు అంగ రంగ వైభవంగా జరిగాయి. వాడ వాడలా జాతీయ పతకాన్ని ఎగురవేసి ఉత్సవాలు జరుగుతున్నాయి. సికింద్రాబాద్ పెరెడ్ గ్రౌడ్స్ లో ఏర్పాటయిన అధికారిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసి, సాయుధ పోలీసు దళాల గౌరవ

వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా, జయజయహే తెలంగాణ అన్న గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించి, అధికారిక బాణీని విడుదల చేశారు.
ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజల నుద్దేశించి మాట్లాడుతూ..... రాష్ట్రాన్ని ప్రపంచంలోనే నంబర్ వన్ గా మార్చాలన్న తపన ఉందనీ, ఇందుకు నాలుగు కోట్ల ప్రజల ఆశీర్వాదాలు కావాలని అన్నారు. చరిత్రను సమీక్షించుకుని దిద్దుబాటు చర్యలు చేపట్టడంలో రాజకీయ, పాలనా, పత్రికా, న్యాయ సామాజిక వ్యవస్థల సహకారం కావాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వంలో జరుగుతున్న మొదటి ఆవిర్భావ దినోత్సవాలు జరుగుతున్నాయంటూ, అందరి సహకారం కావాలని రేవంత్ రెడ్డి అన్నారు.

(Sound byte- CM )

సామాజిక, ఆర్థిక పునర్నిర్మాణానికి, పునరుజ్జీవనానికి కఠిన నిర్ణయాలు అనివార్యం అనీ..... ఆ దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందనీ రేవంత్ రెడ్డి చెప్పారు. రాష్ట్రం ముందు పలు సవాళ్ళున్నాయని చెబుతూ, కృష్ణ, గోదావరి జలాల్లో వాటా తేలాలనీ, సాగునీటి ప్రణాళికలను సమర్ధవంతంగా అమలు చేస్తామనీ, హైదరాబాద్ ఉమ్మడి రాజధాని స్థాయి నేటితో ముగుస్తుందని అంటూ, ఆంధ్రప్రదేశ్ తో ఆస్తుల విభజన అంశాలు వేగంగా పరిష్కరించుకుంటామని రేవంత్ రెడ్డి చెప్పారు.
గ్రీన్ తెలంగాణ రెండు వేల యాభై (2050) మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు, సాగు నీటి ప్రాజెక్టులకు తొలి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు, మాదక ద్రవ్యాలను రాష్ట్రం నుంచి పూర్తిగా తుడిచి పెట్టెయ్యాటనికి అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. అభయహస్తం గ్యారంటీల అమలుకు కోటీ 28 లక్షల దరఖాస్తులు

అందాయనీ..... వాటి పరిష్కార ప్రక్రియ నడుస్తోందని ముఖ్యమంత్రి చెప్పారు. విద్యా రంగాన్ని పూర్తిగా ప్రక్షాళన చేయనున్నట్లు, పేదల సొంత ఇంటి కలను సాకారం చేసేలా చర్యలు చేపట్టినట్లు ఆయన చెప్పారు.

రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని అంటూ, 69 లక్షల మంది రైతులకు 7 వేల 500 కోట్ల రూపాయిలను రైతు భరోసా కింద అందించామనీ, ధాన్యం యావత్తూ కొనుగోలు చేస్తున్నట్లు ధరణి సమస్యల ను సరిదిద్దేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన చెప్పారు. ఉద్యోగ ఉపాధి అవకాశాల మెరుగుదల కోసం ప్రభుత్వం కంకణబద్ధమై ఉందని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

( Sound byte- CM 2 )

అంతకు ముందు, కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ తన ప్రత్యేక సందేశంలో ... రాష్ట్ర సాధన లో ప్రాణాలర్పించిన త్యాగమూర్తులకు నివాళి అర్పించారు. రాష్ట్రంలో ప్రజలు చూపిన నిబద్ధత తెలంగాణ స్వప్నాన్ని పూర్తి చేసే ధైర్యాన్ని ఇచ్చిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నిటినీ పూర్తి చేయటంలో పూర్తి ప్రయత్నం చేస్తుందని సోనియాగాంధీ హామీ ఇచ్చారు.

( Sound byte- Sonia)

ఈ సందర్భంగా, ఉత్తమ సేవలందించిన పోలీసు అధికారులకు, పెరేడ్ లో ఉత్తమ ప్రదర్శన చేసిన కంటింజెంట్లకూ ముఖ్యమంత్రి పురస్కారాలు అందించారు. శాసన మండలి అధ్యక్షులు గుత్తా సుఖేందర్ రెడ్డి శాసన సభ స్పీకరు,పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, DGP రవి గుప్తా సహా పలువురు సీనియర్ అధికారులు ఈ కార్యక్రమానికి

హాజరయ్యారు. అంతకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గన్ పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు అమర వీరులకు నివాళులర్పించారు.

రాజ్భవన్లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గవర్నర్ రాధా కృష్ణన్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలు చేసుకోవడం సంతోషంగా ఉందని....... అవినీతి నిర్మూలనే మనందరి లక్ష్యమని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మహోజ్వల చరిత, గొప్ప సాంస్కృతిక వారసత్వం ఉన్న తెలంగాణ భారత అభివృద్ధి పయనంలో మరింత కీలక భూమిక పోషించాలని, అబివృద్ధిలో రాష్ట్రం మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను అని సామాజిక మాధ్యమ వేదికగా విడుదల చేసిన సందేశంలో పేర్కొన్నారు. సచివాలయంలో జరిగిన ఉత్సవాలలో భాగంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

-భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలలలో ఎంపీ డాక్టర్ కే. లక్ష్మణ్ జాతీయ జెండాను ఎగురవేశారు.

-------- MSM/ MSL

బీఆర్ఎస్-కేసీఆర్

-రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని, అందులో ఎటువంటి అనుమానం లేదని ఆ పార్టీ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ధీమా వ్యక్తం చేశారు. ఈ రోజు ఉదయం తెలంగాణ భవన్ లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి వేడుకల్లో ఆయన మాట్లాడుతూ...ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు. గడచిన పది ఏళ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలుపామని చంద్రశేఖర్ రావు చెప్పారు.గత ఎన్నికల్లో తప్పుడు ప్రచారాలను, హామిలను నమ్మి ప్రజలు కాంగ్రెస్ ను పక్కకుపెట్టారని, అధికారంలో లేకపోయినా ప్రజల కోసం పని చేయడమే బీఆర్ఎస్ కార్యకర్తల కర్తవ్యమని అన్నారు. తెలంగాణ అన్న పదం ఉచ్చరించడానికే భయం వేసే రోజుల నుంచి 15 ఏళ్లపాటు ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొచ్చామని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రజలకు, పార్టీ శ్రేణులకు చంద్రశేఖర్ రావు దశాబ్ధి ఉత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియజేశారు.

-- ADD  FORMATION DAY TDP  OFFICE

ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు  తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం  ఎన్టీఆర్ భవన్, హైదరాబాద్ లో  జరిగాయి. ఈ సందర్భంగా.....  జాతీయా జెండాను రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు  సామా భుపాల్ రెడ్డి ఎగురవేశారు.  కేంద్ర పార్టీ అధికార ప్రతినిది తిరునగరి జోత్స్న  రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శులు  అజ్మీరా రాజు నాయక్, షేక్ అరిఫ్, రాష్ట్ర అనుబంధ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

--MSL

ADD FORMATION DAY DISTRICTS

-అమరవీరుల త్యాగాల ప్రతిఫలమే నేటి తెలంగాణ రాష్ట్రమని వరంగల్ తూర్పు శాసన సభ్యురాలు, దేవాదాయ , అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంత్రి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్లలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సిరిసిల్ల జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ జాతీయ పతాకాన్ని ఎగర వేశారు.

--పీటీసీలు

MBNR MLC ELECTIONS RESULTS

--మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కోటా ఉప ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఆభ్యర్థి ఎం నవీన్ రెడ్డి విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి పై 109 ఓట్లతో నవీన్ రెడ్డి విజయం సాధించారు.

--STRINGER MBNR